## తన సంఘాన్ని  ఏ విధముగా వివాహము చేసికొంటాడు?

**Key Term**

**דחא** and **εἷς**

*echad (Heb.) eis (Gk.) = one, complete unity*

**సంపూర్ణ ఐక్యతతో పవిత్రతో వివాహము చేసికుంటాడు.**
గొఱ్ఱెపిల్ల వివాహ విందు మానవ చరిత్రలో ఎన్నడూ ఎరుగని అత్యంత వైభవముగా వుంటుంది. వివాహమందు దేవుని గొఱ్ఱెపిల్ల మరియు సంఘము జతపరచబడ్డారు. ప్రస్తుతం క్రీస్తు సంపూర్ణ శరీరము ఆయనకు ప్రధానము చేయబడివున్నది.. పిమ్మట ప్రకటన 19వ అధ్యాయంలో మహోత్సవముతో కూడిన గొప్ప వివాహం జరుగుతుంది.

"అప్పుడు గొప్ప జన సమూహపు శబ్ధమును, విస్తారమైన జలముల శబ్ధమును,
బలమైన ఉరుముల శబ్ధమును పోలిన యొక స్వరము సర్వాధికారియు ప్రభువునగు  మన దేవుడు
ఏలుచున్నాడు. ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది,
ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది గనుక
మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని.
మరియు ఆమె ధరించుకొనుటకు ప్రాకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు
ఆమెకియ్యబడెను, అవి పరిశుద్ధుల నీతిక్రియలు. మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను.
గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయుము.
మరియు ఈ మాటలు దేవుని యథార్ధమైన మాటలని నాతో చెప్పెను" (ప్రకటన 19:6-9).

**ఈ ప్రధాన సమయం ఎంతకాలము?**
ఈ ప్రశ్నను వ్యక్తిగతంగా ఆలోచించండి. నీవు వివాహితుడవైతే దానికి ముందు నీ ప్రధాన కాలమెంత? నీకు ఇంకా వివాహము కాకపోతే ప్రధానం తర్వాత ఎంతకాలానికి వివాహం చేసుకోవాలనుకుంటావు? వారమా? ఆరు నెలలా? లేక  రెండు సంవత్సరాలా? ఇప్పుడు యేసును గూర్చి ఆలోచించు! ఆయన అత్యంత ఓర్పు ఓపికగల పెండ్లికుమారుడుగా తన ప్రియురాలిని దాదాపు 2000 సంవత్సరాల క్రితం ప్రధానము చేసికొని వివాహము కొరకు ఇంకను ఎదురుచూస్తూనే వున్నాడు!

**పెండ్లికుమార్తె సిద్ధపాటు ... నీతిక్రియలు**

"ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది" అని ప్రకటన 19:7 సెలవిచ్చుచున్నది. పెండ్లి కుమార్తె తన నిత్య కుటుంబము కొరకు తనభర్త వలె (యోహాను 17:4) తన పనిని సంపూర్ణము చేసుకున్నది. యేసు తన వాగ్ధానమును నెరవేర్చాడు. ఆయన పరలోకానికి వెళ్లి స్థలమును సిద్ధపరిచి తిరిగి వాచ్చాడు (యోహాను 14). ఆ విధంగానే పెండ్లికుమార్తె కూడా దేవుని రాజ్యసువార్తను సకలజనులకు చాటించి గొప్పఆజ్ఞను నెరవేర్చి తన వాగ్ధానమును సంపూర్ణము చేసుకున్నది. ఆమె నీతిక్రియలన్నియు తన పెండ్లి వస్త్రమందు క్రోడీకరించబడ్డాయి. "మరియు ఆమె ధరించుకొనుటకు నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను అవి పరిశుద్ధుల నీతిక్రియలు"(ప్రకటన 19:8) "పెండ్లికుమార్తె నీతిక్రియలను వస్త్రముగా ధరించుకున్నది. యేసు తన పెండ్లికుమార్తెనందు నిత్యత్వము కొరకైన ప్రతి నీతిక్రియను జ్ఞాపకము చేసుకుంటున్నాడు.

**ఏకమగుట**

సార్వత్రిక సంఘము (స్త్రీ పురుషులందరూ కలిసి) క్రీస్తు కొరకు సంపూర్ణ ఐక్యతగల పెండ్లికుమార్తెగా మారుతుంది. ఏకత్వము కొరకు క్రీస్తు చేసిన ప్రార్థనను (యోహాను 17:23) మనము నెరవేరుస్తాము. క్రీస్తునందు తండ్రియు, తండ్రియందు క్రీస్తును వున్నట్లు మనము ఏకమై వుందుము. గొప్ప మర్మముతోకూడిన గొర్రెపిల్ల వివాహము సంపూర్ణమైనప్పుడు, ఏకత్వము కొరకు యేసు చేసిన ప్రార్థన నిశ్చయముగా మనలో నెరవేర్చబడుతుంది. ఆదికాండము 2:23లో "స్త్రీ పురుషులిద్దరూ ఏక శరీరమై (ఎఖాద్) యుందురు. ఇదే పదము (ద్వితీయోపదేశము 6:4)లో వాడబడింది. "ఇశ్రాయేలు, వినుము మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా" (హీబ్రూలో ఎఖాద్ మరియు సెప్టుజెంట్‌లో ఎయిస్). ఇంకా చెప్పాలంటే, యేసు సంపూర్ణఐక్యత మరియు సంఘములో ఏకత్వమును (εἰςἓν/*eis en)* గూర్చి ప్రార్థన చేసాడు (యోహాను 17:21). యేసు సంఘమందు ఏకత్వమును గూర్చి అదే పదాన్ని 'షమ్మా" వాడాడు. ఐక్యత అంటే సరిసమానమని కాదు ఏకమగుట అని అర్థము.

**మనము ఏకమైవుండులాగున, వారు (సంఘము) ఏకమైవుండాలని యేసు కోరాడు!**

**ముగింపు**

యేసుకు సంఘానికి మధ్య పరలోక వివాహము జరుగుతుంది (ఎఫెసీ.5:31-32, లూకా 20:27-40). మానవులు దేవునిగా మారరు గాని యేసుచేసిన ప్రార్థననుబట్టి ఒక విధమైన ఏకత్వాన్ని కలిగి వుంటారు. ఓహ్, ఎంతగొప్ప అద్భుతము మనకోసం ఎదురుచూస్తున్నది! (గొప్ప పద కోశము: ఎఖాద్, మియ, ఎన్, ఈస్). https://www.blueletterbible.org/lexicon/g1520/niv/mgnt/0-1/

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?